బీఆర్ఎస్ గెలుపు అభివృద్ధికి మలుపు

◆ రేగా గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

సారపాక, అక్టోబర్ 18 : రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి అభివృద్ధికి మలుపుగా నిలవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. సారపాకలోని ఎస్సీ కాలనీతో పాటు పలు కాలనీల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్...రేగా కాంతారావుల గెలుపు కోసం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జలగం జగదీశ్, కొనకంచి శ్రీను, ఏసోబు, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, బాలి శ్రీహరి, భూక్యా కృష్ణ, వెంకటరమణారెడ్డి, పోగు రవి, రాంబాబు, నాగ సురేశ్, నరేంద్ర, వెంకటేశ్వర్లు,వేణు, లక్ష్మయ్య, బానోత్ శ్రీను, లక్ష్మి చైతన్యరెడ్డి, గుల్‌మహ్మద్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, అక్టోబర్ 18 : టేకులచెరువు గ్రామంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత నాయకులతో కలిసి బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వాల్‌పోస్టర్లను ఇంటింటికీ వెళ్లి అంటించి రాష్ట్రంలో అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కు, నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుర్రా వెంకటేశ్వర్లు, శ్రీను, కోడి పెద్దలింగయ్య, కువ్వారపు నాగేశ్వరరావు, తేజావత్ సుప్రియ, జక్కుల రామకృష్ణ, ఉపేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ : వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ

కరకగూడెం, అక్టోబర్ 18 : పినపాక నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని సమత్‌మోతే పంచాయతీ సర్పంచ్ ఇర్సా విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం గొల్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి రేగాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మలకం వెంకటేశ్వర్లు, గుడ్ల రంజిత్, నాగేశ్వరరావు, నగేశ్, సాంబయ్య, పుల్లయ్య, వంశీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక , అక్టోబర్ 18 : పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ మండలంలోని జానంపేట, పిట్టతోగు గ్రామాల్లో ఆత్మ చైర్మన్ పొనుగోటి భద్రయ్య ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పొనుగోటి కామేశ్వరరావు, జానంపేట సర్పంచ్ బాడిశ మహేశ్, నాయకులు మురళి, శివ, రాజు, సురేశ్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం, అక్టోబర్ 18 : మల్లెలమడుగు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకూ బీఆర్ఎస్ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. నాయకులు కోడి అమరేందర్, గుంపెన శ్రీనివాస్, రాఘవులు, సత్యం, రామకృష్ణ, శ్రీకాంత్, కడారి వేణు, పున్నారావు, హుస్సేన్, రవి, మహేశ్, గౌతమ్, వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సారపాక : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కరకగూడెం : గొల్లగూడెంలో ఇంటింటి ప్రచారం

పినపాక : పిట్టతోగులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

కరకగూడెం, అక్టోబర్18 : చొప్పాల పంచాయతీ శ్రీరంగాపురం గ్రామానికి చెందిన భానుశంకర్ (30) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సమ్మయ్య, ప్రశాంత్, రాజబాబు, ప్రభాకర్, నరసింహులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో బతుకమ్మ సంబురాలు

సంబురాల్లో పాల్గొన్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

బూర్గంపహాడ్, అక్టోబర్ 18 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ చిన్యా అధ్యక్షతన బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. మహిళా అధ్యాపకురాళ్లు, మహిళా బోధనేతర సిబ్బంది బతుకమ్మలను ఒకచోట పేర్చి ఆడిపాడారు. తొలుత పేర్చిన బతుకమ్మలను కళాశాలలో సరస్వతీ విగ్రహం వద్ద ఉంచి పూజలు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, అక్టోబర్18: మణుగూరులోని ప్రభుత్వ కళాశాలలో బుధవారం ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కళాశాల ఆవరణలో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సారపాక, అక్టోబర్ 18 : సారపాకలోని బసప్పక్యాంప్, రావి చెట్టు వద్ద, ప్రగతి విద్యానికేతన్ రెండవ వీధితో పాటు తదితర కాలనీలు, గ్రామాల్లో వాడవాడలా బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. అందమైన బతుకమ్మలను వివిధ ఆకృతుల్లో పేర్చి వాటిచుట్టూ మహిళలు బతుకమ్మలాడారు. ఐదవరోజు అట్ల బతుకమ్మను ఉంచి తంగేడు, గునుగు, చామంతి, మందార, గుమ్మడి పూలను అయిదంతరాలుగా పేర్చి బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

పినపాక , అక్టోబర్ 18 : పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని డీఎల్‌పీవో పవన్ అన్నారు. మండల కార్యాలయంలో బుధవారం కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యదర్శులు గ్రామాల్లో శానిటేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా చూడాలని, నిరుపయోగంగా ఉన్న మీటర్లను గుర్తించి విద్యుత్ శాఖాధికారులకు తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో పవన్

ఎన్నికల నియమావళిని పాటించాలి

అశ్వాపురం, అక్టోబర్ 18 : రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని తహసీల్దార్ రమాదేవి, సీఐ రవీందర్ తెలిపారు. స్థానిక రైతువేదికలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు, రెవెన్యూ సిబ్బందికి పార్టీల నాయకులు సహకరించాలన్నారు. సదస్సులో ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీవో భూక్యా శ్రీనివాస్, ఆర్ఐలు పాల్గొన్నారు.

ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు

సారపాక, అక్టోబర్ 18 : సారపాకతో పాటు ఇరవెండి, మోతే పట్టీనగర్, కోయగూడెం, తాళ్లగొమ్మూరు పంచాయతీల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నాల్గవ రోజు బుధవారం కొనసాగాయి. సారపాకలోని గాంధీనగర్ వద్ద కనకదుర్గమ్మ అమ్మవారిని ధనలక్ష్మి అవతారంలో అలంకరించగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. సాకేతపురి వర్తకసంఘం, బసప్పక్యాంప్ వద్ద నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో కనకదుర్గమ్మ అమ్మవార్లని అలంకరించి వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, పలువురు నిర్వాహకులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, అక్టోబర్ 18: మణుగూరులోని సుందర్యనగర్ ప్రాంతంలో అమ్మవారి నవరాత్రులు సందర్భంగా ఆ ఏరియా కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు కుంకుమ అర్చనల అనంతరం అమ్మవారి నామాలు పారాయణం చేశారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

చెక్‌పోస్టును సందర్శించిన ఎస్పీ వినీత్

చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ వినీత్

సారపాక, అక్టోబర్ 18 : సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వినీత్ సూచించారు. బూర్గంపహాడ్ మండల శివారులోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద సరిహద్దులో చెక్‌పోస్టును బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి పోలీసు లకు సూచనలు చేసి మాట్లాడుతూ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు ఎలా జరుగుతున్నాయని తెలుసుకున్నారు. అక్రమ మద్యం, నగదు తరలించే అవకాశం ఉందని, దీనిపై పోలీసులు నిఘా పెంచి జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఆయన వెంట సీఐలు వినయ్‌కుమార్, నాగరాజు, ఎస్సైలు రాజ్‌కుమార్, నాగభిక్షం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

వాహన తనిఖీలు ముమ్మరం

తనిఖీ చేస్తున్న ఎస్సై

బూర్గంపహాడ్, అక్టోబర్ 18 : బూర్గంపహాడ్ మండల శివారులోని సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఎస్సై నాగభిక్షం సిబ్బందితో కలిసి బుధవారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. సరిహద్దులో ఆంధ్రా, తెలంగాణ నుంచి వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి మద్యం, నగదు వంటివి తరలించకుండా చర్యలు చేపట్టారు.

వాహనాల తనిఖీలో సిబ్బంది

మణుగూరు టౌన్, అక్టోబర్18: మణుగూరులో సీఐ రమాకాంత్ అధ్వర్యంలో బుధవారం పలు చోట్ల వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి పై శ్రీనివాస్ వాహనలు తనిఖీ చేయగా.. హనుమాన్ టెంపుల్ వద్ద ఏఎస్ ఐలు మోహన్, నాగేశ్వరరావు వాహనాలను తనిఖీ చేశారు.

యువతకు వాలీబాల్ కిట్లు అందజేత

యువతకు వాలీబాల్ కిట్లు అందిస్తున్న ఎస్సైలు

బూర్గంపహాడ్, అక్టోబర్ 18 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్సైలు రాజ్‌కుమార్, నాగభిక్షం అన్నారు. చెరువు సింగారం గ్రామానికి చెందిన గొత్తికోయ యువకులకు బుధవారం వారు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. యువత చదువు, క్రీడల్లో లక్ష్యాన్ని సాధించినప్పుడే గుర్తింపు దక్కుతుందని, ఆ దిశగా యువత అడుగులు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువకులతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

20 నుంచి వాలీబాల్ టోర్నీ

గుండాల, అక్టోబర్ 18 : గ్రీన్ ఆర్మీ యూత్ ఆధ్వర్యంలో పోతిరెడ్డి గూడెం గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నీ ఈ నెల 20,21,22 తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు, ఇతర వివరాలకు సెల్ 8374495560ను సంప్రదించాలని కోరారు.